నీటి కష్టాలు లేకుండా చూడాలి

స్థానిక నాయకులతో మాట్లాడుతున్న కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్


నీటి సమస్యను పరిష్కరిస్తున్న కార్పొరేటర్ ఉమా రమేశ్‌యాదవ్, స్థానికులు

మెహిదీపట్నం, మే 29 : ప్రజలకు తాగు నీటి కష్టాలు లేకుండా జలమండలి అధికారులు చర్యలు తీసుకోవాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్ అన్నారు. బుధవారం టోలిచౌకిలో ఎమ్మెల్యే, నానల్‌నగర్ కార్పొరేటర్ ఎండీ.నసీరుద్దీన్, ఎంఐఎం కార్పొరేటర్ ప్రతినిధి మహ్మద్ హరూన్ ఫర్హాన్‌లతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు నీటి సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు ఫిర్యాదులు చేశారు. స్పందించిన ఎమ్మెల్యే జలమండలి అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

నీటి సరఫరా సక్రమంగా జరిగేలా..

ఆసిఫ్‌నగర్ డివిజన్‌లోని న్యూకిషన్ నగర్‌లో తాగునీటి సరఫరా సక్రమంగా జరిగేలా జలమండలి అధికారులు చర్యలు తీసుకున్నారు. వాల్వ్‌లను పునరుద్ధరించే పనులు చేపట్టారు. పనులను నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ ఆదేశాలతో బుధవారం ఎంఐఎం కార్పొరేటర్ ప్రతినిధి మూసా సూచనలతో ఏరియా ప్రెసిడెంట్ ఇమ్రాన్ లీడర్, జలమండలి మేనేజర్ కాశీనాథ్‌తో కలిసి పరిశీలించారు.

కాచిగూడ, మే 29 : డివిజన్‌ను అభివృద్ధికి కృషి చేస్తున్నామని కాచిగూడ కార్పొరేటర్ ఉమా రమేశ్‌యాదవ్ అన్నారు. మనియార్ పట్టి బస్తీలో బుధవారం లోప్రెషర్ వస్తుందని స్థానికులు కార్పొరేటర్‌కు ఫిర్యాదు చేయగా వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించారు. కార్యక్రమంలో కన్నె రమేశ్‌యాదవ్, సుభాష్ పటేల్, నాగరాజు, మల్లికార్జున్, ఆర్.సంతోష్, సందీప్, రవియాదవ్, గోపి, శ్యామ్ పాల్గొన్నారు.

న్యూకిషన్ నగర్‌లో వాల్వ్ పనులు చేస్తున్న సిబ్బంది

వేర్వేరు ఘటనల్లో.. ఇద్దరు అదృశ్యం

కాచిగూడ,మే29 : వేర్వేరు ఘటనల్లో ఇద్దరు వివాహితలు ఇద్దరు పిల్లలతో సహా అదృశ్యమైన ఘటన కాచిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. కాచిగూడ, కృష్ణానగర్‌కు చెందిన ఫర్జానా బేగం 15 రోజుల క్రితం భర్తతో గొడవపడి కృష్ణానగర్‌లోనే ఉంటున్న అన్న దగ్గరికి వచ్చింది. ఆమె ఇద్దరు పిల్లలతో బుధవారం అదృశ్యమైంది. భర్త ఎండీ నయీం ఫిర్యాదు మేరకు సెక్టార్ 3 ఎస్సై నరేశ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మరొక ఘటనలో..

ఎస్సై రవి కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. కాచిగూడకు చెందిన సరిత భర్తతో గొడవపడి తన ఇద్దరు పిల్లలతో సహా ఇంటి నుంచి వెళ్లిపోయింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నేడు డీబీఎఫ్ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభ

చిక్కడపల్లి, మే 29 : బహుజన ఫ్రంట్ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభ శుక్రవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన అన్నారు. గురువారం వివేక్‌నగర్ బస్తీలో మహాసభను విజయంతం చేయాలని ప్రచారం చేశారు. ఆమె మాట్లాడుతూ.. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్డియాలజిస్ట్ డాక్టర్ గోపీనాథ్, రిటైర్డ్ జస్టిస్ చంద్రకుమార్, మాజీ ఐఏఎస్‌లు గోపాల్ రావు, ఆకునూరి మురళి హాజరవుతారని తెలిపారు. డీబీఎఫ్ నాయకులు శంకర్, వివేకానంద నగర్ బస్తీ నాయకుల ఆనంద్ పాల్గొన్నారు.

ఆఫర్ లెటర్ అందుకోవడం సంతోషకరం

అబిడ్స్, మే 29 : డెక్కన్ బ్లాస్టర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన హైటెక్ సిటీ జాబ్ ఫెయిర్ 2024 ద్వారా ఆఫర్ లెటర్లు అందడం సంతోషంగా ఉందని సంఘ సేవకులు, వ్యాపారవేత్త సిద్దు రెడ్డి, డాక్టర్ రాజేంద్రసింగ్ తక్రాల్ అన్నారు. శ్రీసాయి గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన జాబ్ ఫెయిర్‌ను ప్రారంభించారు. మన్నన్‌ఖాన్ ఇంజనీర్ నేతృత్వంలో నిర్వహించిన జాబ్‌ఫెయిర్‌కు వివిధ ప్రాంతాల నుంచి అధికసంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయడం సంతోషకరమన్నారు. పలు కంపెనీలు నిరుద్యోగ అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి ప్రతిభ చూపిన వారికి ఆఫర్ లెటర్‌లను అందజేశారు. కార్యక్రమంలో జహీరాబాద్ సీనియర్ బీఆర్ఎస్ నాయకులు షేక్ ఫరీద్, జర్నలిస్ట్ సత్నాంసింగ్, టాలీవుడ్ యాక్టర్ ఇందర్ సేన, హరిసింగ్, అమిత్ ఖర్బంద, కజీం హిమ్మతి పాల్గొన్నారు.

ఘనంగా తిరు కల్యాణోత్సవం

గుడిమల్కాపూర్‌లోని ఝాంసింగ్ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో స్వామివారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ ట్రస్టీ చైర్మన్ డాక్టర్ వినయ్‌కుమార్ సింగ్ దంపతుల ద్వారా ఉత్సవాన్ని అర్చకులు నిర్వహించారు. ఈఓ బి.కృష్ణ పర్యవేక్షణలో ప్రధాన పూజారి అంబారిపేట శ్రీనివాసాచార్యులు నేతృత్వంలో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ సిబ్బంది చంద్రకళ, శ్యాంరావులు చర్యలు తీసుకున్నారు. అన్నప్రసాద పంపిణీ అనంతరం సాయంత్రం శ్రీవారి దివ్య బ్రహ్మ రథోత్సవం కనుల పండుగగా నిర్వహించారు.

- అబిడ్స్

స్నేహితుల కోసం.. చేయూతకు సిద్ధం

స్నేహం చారిటబుల్ ట్రస్ట్ పేరుతో కార్వాన్‌లోని కుల్సుంపుర ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థుల మిత్ర మండలి-1999 బ్యాచ్ చేయూత ఇచ్చేందుకు ముందుకు వచ్చింది. కుల్సుంపుర ప్రభుత్వ పాఠశాల 100 మంది పూర్వ విద్యార్థులు శారదనగర్ కమ్యూనిటీ హాల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. పూర్వ, ప్రస్తుత ఉపాధ్యాయులను సన్మానించారు. అయితే అదే బ్యాచ్‌కు చెందిన మారుతి అనారోగ్యంతో చనిపోయాడు. ఈ క్రమంలో భవిష్యత్‌లో ఎవరికి ఆపదవచ్చినా ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో స్నేహం చారిటబుల్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ప్రతినిధులు అంబటి శ్రీనివాస్, దుర్గా ప్రసాద్, గిరిధర్, జనార్దన్, రమేశ్, క్రాంతి, కవిత, మాధవి, విజయ తెలిపారు.

- కార్వాన్

మద్యపానాన్ని నిషేధించాలి

మాట్లాడుతున్న శ్రీనివాస్

చిక్కడపల్లి, మే 29 : మద్యపానంను సంపూర్ణంగా నిషేధించాలని ఇండియన్ ప్రజా కాంగ్రెస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ సింగం శ్రీనివాస్ అన్నారు. బుధవారం బాగ్‌లింగంపల్లిలోని పార్టీ కార్యాలయంలో కార్యవర్గ సభ్యుల సమావేశం నిర్వహించారు. డాక్టర్ సింగం శ్రీనివాస్ రావు మాట్లాడుతూ.. మద్యపానం వల్ల ఎందరో యువకులు తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, ఎన్నో కుటుంబాలకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు కేబీ శ్రీధర్, నాయకులు అనిత హరి, పుష్పాంజలి, నవీన్, సత్య నరసింహ గుప్తా, నంది కొండల రావు పాల్గొన్నారు.

గరుడ ప్రసాద వితరణ.. పోటెత్తిన భక్తులు

జియాగూడలోని శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామి వారి పూజల అనంతరం.. ఆలయ ఫౌండర్ ట్రస్టీ ఎస్‌టీ చారి, ప్రతినిధి శేషాచార్యులు, ప్రధాన అర్చకులు శ్రీనివాస రంగనాథ, బద్రీనా థాచార్యులు గరుడ ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

- సుల్తాన్‌బజార్

బ్రహ్మోత్సవాల సందర్భంగా..

చిక్కడపల్లి, మే 29 : శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారి బ్రహ్మోత్సవాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. బుధవారం ఉదయం స్వామి వారికి సుప్రభాతసేవ, పుణ్యాహవాచనం, బాలభోగము, హవనం, పుర్ణాహుతి, బలిహరణం, చక్ర తీర్థం, తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. సాయంత్రం అశ్వవాహన సేవ వైభవంగా జరిగాయి. ఆలయ కార్యనిర్వాహణాధికారి కె.రామాంజనేయులు, వ్యవస్థాపక వంశీయుడి కుమారుడు జి.శ్రీనాథ్ గౌడ్ కార్యక్రమాలు పరిశీలించారు.

ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

ఏఐఆర్ సీనియర్ టెక్నీషియన్ రవీందర్‌ను సన్మానిస్తున్న ఉద్యోగులు, సహచరులు

తెలుగు యూనివర్సిటీ, మే 29 : ఆల్ ఇండియా రేడియోలో సీనియర్ టెక్నీషియన్‌గా విధులు నిర్వహించిన పిట్లం రవీందర్ ముదిరాజ్ పదవీ విరమణ సభ నాంపల్లిలోని ఏఐఆర్ కార్యాలయంలో జరిగింది. స్టేషన్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఇంజనీరింగ్ శాఖ బలరాం యాదవ్ మాట్లాడుతూ.. అంకితభావంతో 35 ఏండ్లుగా వివిధ హోదాల్లో పని చేసి సంస్థ కృషిలో భాగమయ్యారని ప్రశంసించారు. ప్రముఖ జానపద కళాకారుడు జి. మల్లేశ్ బృందం రవీందర్ కృషిని పాటల ద్వారా కీర్తించి సన్మానించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కె. శ్యామ్‌రావు ముదిరాజ్, లావణ్య, ఎస్.విజయలక్ష్మి దయానంద్, యోగా గురువు ఎస్.రామకృష్ణశాస్త్రి, తెలంగాణ మేధావుల ఫోరం అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌నారాయణ్‌ముదిరాజ్ తదితరులు పిట్లం రవీందర్ కృషిని కొనియాడారు.

పారిశుధ్య సమస్య పరిష్కారం

జియాగూడ డివిజన్‌లో అభ్యుదయ పాత పాఠశాల భవనం పక్కన చెత్త తొలగించడం లేదని జీహెచ్ఎంసీ అధికారులకు స్థానికులు ఫిర్యాదు చేయగా స్పందించడం లేదని, జీహెచ్ఎంసీ సర్కిల్ -13 ఏఎంఓహెచ్ డాక్టర్ అనూరాధకు బీఆర్ఎస్ నగర నాయకులు, జియాగూడ ఆరెకటిక సంఘం ఉపాధ్యక్షులు ఉల్కుందకార్ దిలీప్‌కుమార్ ఫిర్యాదు చేశారు. ఆమె బుధవారం ఘటనా స్థలానికి చేరుకుని సంబంధిత ఎస్ఎఫ్ఏను అక్కడికి రప్పించి చెత్తను తొలగింపచేశారు. ఇక్కడ చెత్త వేయకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో దిలీప్‌కుమార్, స్థానిక నాయకులు వి.సత్యనారాయణ, జి.శ్రీకాంత్, ఎం.రాకేష్, ఎం.రూపేష్ లాల్, ఎం.రాఘవేందర్ పాల్గొన్నారు.

- సుల్తాన్‌బజార్

నల్లపోచమ్మ ఆలయ వార్షికోత్సవం

కార్వాన్ నియోజకవర్గం లంగర్‌హౌస్ డివిజన్ గొల్లబస్తీలోని శ్రీనల్లపోచమ్మ ఆలయ 11వ వార్షికోత్సవం బుధవారం వైభవంగా జరిగింది. రెండు రోజుల పాటు జరిగిన పూజలు బుధవారం ఉదయం కుంకుమార్చన, సాయంత్రం అన్నదానంతో ముగిశాయి. లంగర్‌హౌస్ మాజీ కార్పొరేటర్ సి.ఉదయ్‌కుమార్, అధ్యక్షుడులు గరిశె నర్సింగ్ రావు, ప్రధాన కార్యదర్శి అల్వాల ఇంద్రసేనారెడ్డి, కోశాధికారి నాగేంద్ర ప్రకాశ్ రెడ్డి, ధన్‌రాజ్, ప్రవీణ్ గౌడ్, వినోద్‌కుమార్ గౌడ్, రాజు చౌదరి, వినేశ్ సింగ్, పూర్ణ చందర్ రావు పాల్గొన్నారు.

- మెహిదీపట్నం

కచ్చామోరీ మరమ్మతులు..ముమ్మరం

వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా గాంధీనగర్ డివిజన్‌లో కచ్చామోరీ మరమ్మతులు చేయిస్తున్నామని కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్ అన్నారు. డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో చేపట్టిన పనులను బుధవారం కార్పొరేటర్ పావని పరిశీలించారు. కార్యక్రమంలో బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ ఎ.వినయ్‌కుమార్, డివిజన్ అధ్యక్షుడు రత్నసాయిచంద్, నాయకులు ఆనంద్ రావు, జ్ఞానేశ్వర్, ప్రవీణ్ పాల్గొన్నారు.

- చిక్కడపల్లి

ఏసీబీ డీఎస్పీకి ప్రశంసాపత్రం

ఏసీబీ అధికారులు చేస్తున్న కృషిని అభినందిస్తూ బుధవారం ఏసీబీ డీజీ సి.వి.ఆనంద్ అధికారులకు ప్రశంసాపత్రాలను అందించారు. మంగళవారం ఆర్టీఏ కార్యాలయాల్లో ఆకస్మిక సోదాలను నిర్వహించిన అధికారులను అభినందించారు. ఏసీబీ డీఎస్పీ గంగసాని శ్రీధర్‌కు ప్రశంసాపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏసీబీ డైరెక్టర్ ఏఆర్.శ్రీనివాస్ పాల్గొన్నారు.

- మెహిదీపట్నం

వక్ఫ్‌బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనితో బుధవారం ఎంఐఎం ఎమ్మెల్సీ మిర్జా రహమత్ బేగ్‌ఖాద్రి సమావేశం అయ్యారు. చైర్మన్‌ను వక్ఫ్‌బోర్డు ద్వారా మైనార్టీలకు ఉత్తమ సేవలు అందించడానికి కృషి చేయాలని ఎమ్మెల్సీ కోరారు.

- మెహిదీపట్నం

రేపు మెగా జాబ్ మేళా

గోల్నాక, మే 29 : పరావస్తు క్రియేటివ్ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ((గ్రీన్‌ల్యాండ్స్) రాంకీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ వృత్తిలో రాణించే వారి కోసం రేపు మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని నిర్వాహకులు హరిసందీప్, ముప్వ రాంరెడ్డి, లక్ష్మికుమారి తెలిపారు. 31న సికింద్రాబాద్ రాణిగంజ్ గుజరాతీ హైస్కూల్లో 30కి పైగా సంస్థలు పాల్గొంటున్నాయని తెలిపారు. పదోతరగతి నుంచి ఎంబీఏ, డీఈడీ, బీఈడీ, ఎంఈడీ చేసిన 18-30 ఏండ్ల లోపు వారు అర్హులని వారు తెలిపారు. వివరాలకు పరావస్తు క్రియేటివ్ ఫౌండేషన్ వెబ్ సైట్, 95424 33427 నంబర్లో సంప్రదించాలని కోరారు.

నేడు హుండీ లెక్కింపు..

చిక్కడపల్లి, మే 29 : వివేక్‌నగర్ శ్రీఆంజనేయ స్వామి ఆలయంలో గురువారం హుండీ లెక్కించడం జరుగుతుందని ఈఓ దేవనాథం తెలిపారు. అధికారుల పర్యవేక్షణలో ఉదయం 10 గంటలకు లెక్కింపు ప్రారంభం అవుతుందని తెలిపారు.

'సురవరం' రచనలు ఆదర్శం

ముషీరాబాద్, మే 29 : త్యాగరాయగాన సభలో జరుగుతున్న శతాబ్ది పూర్వమహనీయుల యాదిలో భాగంగా బుధవారం తెలంగాణ వైతాళికుడు డాక్టర్ సురవరం ప్రతాపరెడ్డి సంస్మరణ సభ జరిగింది. గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొని సురవరం చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆదర్శనీయ రచనలు చేసిన సురవరం సమాజహితం కోసం విశేషంగా కృషి చేసిన ఉద్యమశీలి అని కొనియాడారు. జనంలో చైతన్యాన్ని రగిల్చిన విప్లవ వీరుడని, తెలంగాణ ఆత్మాభిమానానికి ఎత్తిన పతాకగా గోలకొండ కవుల సంచికను నిలిపారన్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ మూర్తి, పెద్దూరి వెంకటదాస్, లయన్ ఎస్ఎన్ కామత్, శ్రీమణి పాల్గొన్నారు.

సురవరం ప్రతాపరెడ్డి చిత్రపటానికి నివాళులర్పించిన కళా జనార్దనమూర్తి

పురస్కారాలు ప్రోత్సాహం ఇస్తాయి

తెలుగు యూనివర్సిటీ, మే 29 : పురస్కారాలు ప్రోత్సాహాన్ని కలిగిస్తాయని వక్తలు అన్నారు. సుమన్ ఆర్ట్ థియేటర్స్ వార్షికోత్సవం సందర్భాన్ని పురస్కరించుకుని బిర్లా ఆడిటోరియంలో వివిధ రంగాల్లో సేవలందిస్తున్న పలువురిని సన్మానించారు. ప్రొఫెసర్ ఎం. కోదండ రామ్, మాజీ ఎమ్మెల్సీ రుద్రరాజు పద్మరాజు పాల్గొని ఉత్తమ యాంకర్ అవార్డును మోటు అనురాధకు ప్రదానం చేశారు. నిర్వహకులు ప్రతీక్, సుమన్ పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ ఎక్సలెన్సీ అవార్డులు

రవీంద్రభారతి, మే 29 : ఇందిరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం రవీంద్రభారతిలోని ప్రధాన మందిరంలో కవులు, కళాకారులకు ఇందిరాగాంధీ ఎక్సలెన్సీ అవార్డులను ముఖ్యఅతిథిగా విచ్చేసిన బుల్లితెర నటుడు మాణిక్ ప్రభు జానపద గాయకుడు, కవి కర్ల శ్రీనివాస్‌కు బహూకరించారు. కార్యక్రమంలో సంఖ్యాశాస్త్ర నిపుణులు దైవజ్ఞశర్మ పాల్గొన్నారు.

ఉచిత ధ్యాన శిక్షణా శిబిరం

ఆరోగ్యం, జ్ఞాపక శక్తి ధ్యానం తోనే సాధ్యమని అఖిల భారతీయ సంత్‌మత్ సత్సంగ్ శిక్షకులు బోధించారు. బుధవారం అప్జల్‌గంజ్‌లోని రాష్ట్ర కేంద్ర గ్రంథాలయంలో గ్రంథాలయ సిబ్బంది, పాఠకులకు అఖిల భారతీయ సంత మత్ సత్సంగ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత ధ్యాన శిక్షణా శిబిరాన్ని రాష్ట్ర కేంద్ర గ్రంథాలయం గ్రంథపాలకులు ఏవీఎన్ రాజు ప్రారంభించారు.

- సుల్తాన్‌బజార్

జూన్ 1న నృత్య సంగీతంపై ప్రసంగం

చిక్కడపల్లి : సాంస్కృతిక సంస్థ నవ్య నాటక సమితి 65వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నృత్యసంగీతంపై ప్రత్యేక కార్యక్రమాన్ని జూన్ 1న త్యాగరాయగానసభలో నిర్వహిస్తున్నట్లు సమితి అధ్యక్షుడు సమితి అధ్యక్షుడు వేమరాజు విజయ్‌కుమార్, సమన్వయకర్త నిష్టల సుధామాల వివరించారు. బుధవారం చిక్కడపల్లిలోని సమితి కార్యాలయంలో కార్యక్రమ వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో నృత్యగురువులు ఇందిరాహేమ, వి.వాణీరమణ, శ్రీలత నారపరాజు పాల్గొన్నారు.

అజంతా రైల్లో స్నాచింగ్

కాచిగూడ, మే 29 : అజంతా రైల్లో మహిళ మెడలోంచి గుర్తుతెలియని వ్యక్తులు పుస్తెలతాడును దొంగిలించారు. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. ప్రగతినగర్‌కు చెందిన శ్రీనివాస్ భార్య బి.నాగరాణి నాగర్‌సోల్ - కాచిగూడ అజంతా రైల్లో కాచిగూడకు వస్తుండగా మార్గమధ్య నాందేడ్ రైల్వేస్టేషన్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తులు బోగిలోకి వచ్చి నాగరాణి మెడలోని 4 తులాల బంగారు పుస్తెలతాడును దొంగిలించుకుని పారిపోయారు. బుధవారం నాగరాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, తదుపరి విచారణ నిమిత్తం నాందేడ్ రైల్వే పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ బీజీ ప్రసాద్‌రావు తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE 3rd JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
O.S. NO. 1277 OF 2024
BETWEEN:-
Parvataneni Mani Kumari ...Plaintiffs
And
1. The Tahsildar/MRO, Nampally, Hyderabad.
2. All Concerned ...Defendants
NOTICE
TO
All Concerned (D.2)
Please to take notice that the above named Plaintiff filed Suit for Declaration of legal Status/Legal heir of the deceased Parvataneni Sadasiva Rao S/o. Parvataneni Gangadhara Rao, who died on 03-05-2022 at Multispecialty Yashoda Hospital at Secunderabad. The above case is posted on 21-06-2024 at 10:30 A.M., for your appearance. If you fail to appear before the Hon'ble Court on the above said date and time, the case will be decided in your absences as per law.
BY ORDER OF THE HON'BLE COURT
Sd/- **P. CHANDRAKANTH,** Advocate
H.No.12-2-506/5, Sainagar Colony, Gudimalkapur, Mahdipatnam, Hyderabad-500028.
Mobile: 9985154622; 8074932894